# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 351 | హైదరాబాద్ | ఆదివారం | 08-06-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


## కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం
# కేసీఆర్, హరీష్ రావులే..

హరీష్ రావుపై మండిపడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..
మీ తప్పుడు నిర్ణయాలు,
కక్కుర్తి వల్లే తెలంగాణకు శాశ్వత నష్టం జరిగింది..
కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం
కేసీఆర్, హరీష్ రావులే: మంత్రి ఉత్తమ్





**హైదరాబాద్ జూన్ 06(ప్రజాక్షేత్రం):** బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత ఆర్థిక నష్టం ఏర్పడిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో మేడిగడ్డ నుంచి ఎత్తిపోసిన 162 టీఎంసీ నీళ్లే.. అలాగే, కాళేశ్వరానికి మేడిగడ్డనే గుండె కాయ అనేది మీరే.. అలాంటప్పుడు మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్ళే ప్రామాణికం కాదా?.. అని ప్రశ్నించారు. 2019లోనే బ్యారేజీ నిర్మాణం పూర్తి అయ్యింది.. 20192020లో 61 టీఎంసీల నీళ్ళు, 202021లో 31.82 టీఎంసీల నీళ్ళు.. 2021 22లో 33 టీఎంసీల నీళ్లు.. 2022 23లో 25.97 టీఎంసీల

...మిగితా2లో

## చేవెళ్లకు చుక్క నీరు రాదు..

మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది అసాధ్యమైనది..
బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



## బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం ఏ నిర్ణయం
# తీసుకోలేదు!



## మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫోన్ లో వేధింపులు..

అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన ఆగంతకుడు..
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బంజారాహిల్స్ పోలీసులు..




## ఈటల వాంగ్మూలం
# అసత్యం

- కాళేశ్వరం కమిషన్ దగ్గర తన పేరు ప్రస్తావనపై స్పందించిన మంత్రి తుమ్మల..
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమీషన్ కు ఇచ్చిన వాగ్మూలం అసత్యం..
- కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



## విద్యుత్ వినియోగం
# పెరిగింది..

- కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం..
- విద్యుత్ వినియోగం పెరిగింది.. భవిష్యత్ లో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాల్సి ఉంది..
- సోలార్, విండ్, పంప్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి: భట్టి విక్రమార్క



## నేడే తెలంగాణ కేబినెట్
# విస్తరణ..

కేబినెట్ లో కూడికలు, తీసివేతలపై
కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర కసరత్తు..
ఇద్దరు మంత్రులను తప్పించే
ఆలోచనలో ఏఐసీసీ..
సామాజిక న్యాయం కూర్పులో
భాగంగా మార్పులు చేర్పులు.



## జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు భారీగా దరఖాస్తులు..

గ్రేటర్ పరిధిలోని
24 బార్ల టెండర్లకు
3668 అప్లికేషన్లు..
ఈ నెల 13న డ్రా పద్ధతి
ద్వారా బార్ హోల్డర్స్
ఎంపిక కొనసాగనుంది..



# కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీష్ రావులే..

మొదటిపేజి తరువాయి

నీళ్లు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

అయితే, 202324లో 8.93 టీఎంసీ నీళ్లు లిఫ్ట్ చేశారు అని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. దీంట్లో వరద రాగానే సముద్రంలోకి వదిలిన నీళ్ళు 63 టీఎంసీలు.. ఐదేళ్లలో 99 టీఎంసీల నీళ్లతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చావో చెప్పు అని ప్రశ్నించారు. మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు శాశ్వత నష్టం జరిగింది అని మండిపడ్డారు. బేషరతుగా బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీష్ రావులే అని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు.



## హైదరాబాద్: మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఫోన్ లో వేధింపులు..

- అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన ఆగంతకుడు..
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బంజారాహిల్స్ పోలీసులు..

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఫోన్□లో వేధింపులు. అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ ఓ ఆగంతకుడు బెదిరింపులకు పాల్పడుడుతున్నాడు. మేయర్ తో పాటు ఆమె తండ్రి కే కేశవరావు అంతు చూస్తానంటూ బెదిరింపులు దిగుతున్నాడు. మిడ్ నైట్ లో కాల్స్ తో పాటు వాయిస్ మెసేజ్ లు చేసి బెదిరించిన దుండగుడు. బోరబండలో చనిపోయిన సర్దార్ కి సంబంధించిన వ్యక్తిగా సదరు వ్యక్తి చెప్పుకొచ్చాడు.

అయితే, అసభ్యకరమైన పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మీ పీఆర్ఓ. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు.. ఆగంతకుడు ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.




## బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం నిర్ణయం తీసుకోలేదు..

- గతవారం బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇచ్చింది..
- కేంద్రం ఏపీ ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్ ను ఇంకా పరిశీలించలేదు..
- బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ ఏవిధంగా నష్టం జరుగుతుందో..
- కేంద్రానికి లేఖ రాయాలని సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచన..

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):

బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదు అని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దు.. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలి అని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోంది అని కిషన్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.



## విద్యుత్ వినియోగం పెరిగింది..

- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలి..
- కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం..
- విద్యుత్ వినియోగం పెరిగింది.. భవిష్యత్ లో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాల్సి ఉంది..
- సోలార్, విండ్, పంప్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి: భట్టి విక్రమార్క

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):



తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఏపీలోని కర్నూలులో గ్రీన్ కో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ చూశాను అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ వినియోగం పెరిగింది.. థర్మల్ విద్యుత్ ఖర్చు, కాలుష్యం కూడా పెరిగింది.. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. సోలార్, విండ్, మౌంటెడ్ సోలార్, పంప్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి.. 2025 న్యూ ఎంఎర్జీ పాలసీ తెచ్చాం.. సింగరేణిలో బొగ్గు ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ తెలంగాణలో ఉత్పత్తి చేయాలనుకుంటున్నాం అని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

ఇక, గ్రీన్ కో యాజమాన్యం ప్లాంట్ చూడమని ఆహ్వానించింది అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. లక్ష కోట్ల పెట్టుబడికి తెలంగాణలో వివిధ సంస్థలతో ఎంఓయూలు జరిగాయి.. కర్నూలు వద్ద గ్రీన్ కో అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి నాంది పలికింది.. సోలార్ పవర్ సూర్యాస్తమయం తరువాత ఉత్పత్తికి అవకాశం లేదన్నారు. ఉదయం ఉత్పత్తి అయ్యే సోలార్ పవర్ తో వాటర్ పంప్ చేసి రాత్రి అదే నీటితో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.. 1680 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.. గ్రీన్ కో కంపెనీని అభినందిస్తున్నా.. ఇలా చేయడం ప్రపంచంలో మొదటిదని చెప్పుకొచ్చారు. పెట్టుబడిదారులు ముందుకొచ్చి జాతికి ఉపయోగపడే ప్రక్రియ చేపట్టాలి అని పిలుపునిచ్చారు. గ్రీన్ కో సంస్థ భారత జాతికి విద్యుత్ అందిస్తుంది.. జీడీపీ పెరిగి దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

## జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు భారీగా దరఖాస్తులు..

- గ్రేటర్ పరిధిలోని 24 బార్ల టెండర్లకు 3668 అప్లికేషన్లు..
- ఈ నెల 13న డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్స్ ఎంపిక కొనసాగనుంది..

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 బార్లు, మిగిలిన జిల్లాల్లోని నాలుగు బార్లకు సంబంధించిన దరఖాస్తులకు భారీ ఆదరణ లభించింది. మొత్తం 28 బార్ల టెండర్ కోసం 3,668 అప్లికేషన్లు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 3,520 దరఖాస్తులు రాగా.. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలోని నాలుగు బార్లకు 148 అప్లికేషన్లు వచ్చాయి. అయితే, రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఒక్క బార్‌కు 57 దరఖాస్తులు, మహబూబ్‌నగర్‌లోని బార్‌కు 49, నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని బార్‌కు 15 అప్లికేషన్లు వచ్చాయి.

అయితే, ఈ మొత్తం అప్లికేషన్ల ద్వారా ఎక్సైజ్ శాఖకు సుమారు రూ.36.68 కోట్ల ఆదాయం వచ్చినట్లు సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు వచ్చిన దరఖాస్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డ్రా ద్వారా బార్ల యజమానులను సెలక్ట్ చేస్తారు. జిల్లాల్లోని బార్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎంపిక చేయనున్నారు. ఈ నెల 13వ తేదీన డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్ ఎంపిక కొనసాగుతుందని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ వెల్లడించారు. డ్రా పద్ధతిని ఎక్కడెక్కడ అనే విషయాన్ని ఒకటి రెండు రోజుల్లో తెలియజేస్తామని చెప్పుకొచ్చారు.

## చేవెళ్లకు చుక్క నీరు రాదు..

- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది అసాధ్యమైనది..
- మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
- బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది అసాధ్యమైనది.. చేవెళ్ళకు ఒక చుక్క నీరు రాదు అని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేవలం మాయ మాటలు కాంగ్రెస్ చెప్పింది.. కేసీఆర్ ఈ ప్రాజెక్ట్ ను రద్దు చేస్తారు అనుకుంటే.. అంబేద్కర్ పేరు తీసి కాళేశ్వరం అని పేరు పెట్టారు.. కాంగ్రెస్ ప్రభుత్వ డిజైన్ బాగానే ఉంది.. కానీ, కేసీఆర్ చేసిన డిజైన్ సరిగ్గా చేయలేదు.. కాళేశ్వరం డిజైన్ బాధ్యత పూర్తిగా కేసీఆర్ దే.. కేసీఆర్ ఎన్నో మాటలు చెప్పారు.. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైనింగ్ చర్చలో హరీష్‌రావు గానీ ఈటల గానీ లేరు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్లది తప్పు.. కేసీఆర్ తానా అంటే తందాన అనే ఇంజనీర్ల ఉన్నారు.. ఈటలది ఒక చిన్న పాత్ర లేదు.. ఇంత పెద్ద అవినీతి జరిగిన ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు అని చేవెళ్ల బీజేపీ ఎంపీ ప్రశ్నించారు.

అయితే, కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల రాజేందర్ ఏం చెప్పారో తెలియదు అని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో ఈటల పాత్ర జీరో.. ఈటలకు సపోర్టు చేసేందుకు రాలేదు.. నిజాలు చెప్పేందుకు వచ్చాను.. ఈటల కేసీఆర్ ను ప్రొటెక్ట్ చేశారు అంటే వంద శాతం తప్పు.. గులాబీ జెండా అందరిదీ అంటే ఈటలను తన్ని వెళ్లగొట్టారు అని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఈటల వాంగ్మూలం అసత్యం

- కాళేశ్వరం కమిషన్ దగ్గర తన పేరు ప్రస్తావనపై స్పందించిన మంత్రి తుమ్మల..
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమీషన్ కు ఇచ్చిన వాగ్మూలం అసత్యం..
- కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెక్రటేరియట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమీషన్ కు ఇచ్చిన వాగ్మూలం అసత్యం అన్నారు. అలాగే, కాళేశ్వరం కమిషన్ దగ్గర తన పేరు ఎందుకు ప్రస్తావించారో తెలియదన్నారు. ఈటల అనాలోచితంగా ఇచ్చారా? చాలా రోజులు అయ్యింది కాబట్టి అలా ఇవ్వాల్సి వచ్చిన పరిస్థితులు దాపురించాయా? అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కమీషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల ఇచ్చిన సమాధానాలు వాస్తవ దూరంగా ఉన్నాయి.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం వేసిన సబ్ కమిటీ కాదు.. పెండింగ్ ప్రాజెక్టుల కోసం సబ్ కమిటీ వేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ఇక, సబ్ కమిటీ నాలుగు ప్రాజెక్టుల నిర్మాణాలపై నిర్ధారణ చేసి నివేదిక ఇచ్చింది అని మంత్రి తుమ్మల అన్నారు. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ నివేదిక ఇచ్చిందని ఈటల రాజేందర్ చెప్పడం అబద్ధం.. కాళేశ్వరం నిర్మాణం కోసం క్యాబినెట్ ఆమోదానికి ఎప్పుడూ రాలేదు అని తేల్చి చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లతో మాత్రమే కాళేశ్వరం నిర్మాణం జరిగిందని ఆరోపించారు. ఈటల చెప్పిన విషయాలు ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకు వెళ్లాయి.. అలా తప్పుడు సంకేతాలు వెళ్ళొద్దనే నేను మీ ముందుకు వచ్చాను.. ఆ తప్పును ఈటల ఎందుకు తన భుజాల మీదకు వేసుకోవాల్సి వచ్చిందో అర్థం చేసుకోవాలని తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు.

అయితే, నా 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడూ తప్పు చేయలేదు అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల చెప్పిన సమాధానాలు చూసి బాధ, అనుమానం వ్యక్తమయ్యాయి.. నేనే సుమోటోగా కాళేశ్వరం కమిషన్ కు సబ్ కమిటీ రిపోర్టు, ఇతర వివరాలు అందిద్దామని అనుకుంటున్నాను.. కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఇంకా హరీష్ అబద్ధాలు ఆడాలని చూస్తే.. అబద్ధాల హరీష్ అవుతాడు అని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయం క్యాబినెట్ ముందుకు వచ్చినట్లు ఏదైనా ఆధారాలు ఉంటే చూపండి అని మంత్రి తుమ్మల సవాల్ విసిరారు.



## నేడే తెలంగాణ కేబినెట్ విస్తరణ..

- కేబినెట్ లో కూడికలు, తీసివేతలపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర కసరత్తు..
- ఇద్దరు మంత్రులను తప్పించే ఆలోచనలో ఏఐసీసీ..
- సామాజిక న్యాయం కూర్పులో భాగంగా మార్పులు చేర్పులు.

హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):

నేడే తెలంగాణ రాష్ట్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది. నిన్న ఢిల్లీకి వెళ్లి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. ఈరోజు రాత్రికి హైదరాబాద్ రానున్నారు. అయితే, కొత్తగా కేబినెట్ లోకి ముగ్గురిని తీసుకునే అవకాశం కనిపిస్తుంది. మంత్రివర్గంలో కూడికలు, తీసివేతలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తుంది. ఇద్దరు మంత్రులను తప్పించే ఆలోచనలో ఏఐసీసీ ఉన్నట్లు టాక్. సామాజిక న్యాయం కూర్పులో భాగంగా మార్పులు చేర్పులు చేయబోతున్నట్లు సమాచారం. డిప్యూటీ స్పీకర్ నియామకం కూడా పూర్తి చేయాలని యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది.

అయితే, కేబినెట్ లోకి ముగ్గురు లేదా నలుగురు మంత్రులను తీసుకునే అవకాశం ఉంది. కేబినెట్ విస్తరణలో రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు ఉండగా, బీసీ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరి, మాల సామాజిక వర్గం నుంచి గడ్డం వివేక్, మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. అలాగే, ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత మైనార్టీకి మంత్రి పదవి చోటు దక్కనుంది. మరోవైపు, మాదిగ, లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని హైకమాండ్ ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాత్రికి మార్పులు చేర్పులపై అధిష్టానం స్పష్టత ఇచ్చిన తర్వాత మంత్రి వర్గంలో ఎవరికి చోటు లభించనుందో తెలుస్తుంది.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,
- బిజెపి మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం,
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి,

షాద్ నగర్ ప్రతినిధి, జూన్ 07 (ప్రజాక్షేత్రం): కొత్తూరు మండల కేంద్రంలో పెప్పరస్ పోర్ట్ లో భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు ఈ దేశం సురక్షంగా సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచంలో నెంబర్ వన్ గా ఎదగాలంటే భారతీయ జనతా పార్టీ ద్వారా సాధ్య పడుతుందని ప్రజలకు తెలపాలన్నారు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మాతృ వందనం పేరుతో ప్రతి కార్యకర్త మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు రాబోయే యోగా దినోత్సవం అన్ని గ్రామాలలో నిర్వహించేందుకు తగిన కసరత్తును చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగలి రమేష్,ప్రతాప్ రెడ్డి, భావండ్ల మాణిక్యం,రఘుపతి రెడ్డి,వనం శ్రీనివాస్,గణేష్,శివలింగం,నరసింహ, హనుమంతు నాయక్,లింగం నాయక్, జలు కుమార్,శ్రీధర చారి,కిరణ్, రాఘవేంద్ర గుప్తా,విక్రమ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,వరుణ్ గౌడ్, ప్రశాంత్, శ్రావణ్,వనం జంగయ్య,పాముల మురళి తదితరులు పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ పోటీల్లో నాలుగవ స్థానం సాధించిన మద్దూరు మండల క్రీడాకారులు

మద్దూర్ జూన్ 06 (ప్రజాక్షేత్రం):

సిద్దిపేట జిల్లా మద్దూరు మండల క్రీడాకారులు, నిన్నటి వరకు నల్లగొండ జిల్లాలో నీ మంగళి పల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మద్దూరు క్రీడాకారులు నాలుగవ స్థానం బౌహుమతి సాదించినారు. ఎంతో గర్వకారంగా ఉంది అని కోచ్ మల్లేశం ముందు ముందు మొదటి స్థానం రావాలని కోరుకున్నారు.






# వీసీబీ నికర లాభం రూ.71.77 కోట్లు

- **2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లావాదేవీల లక్ష్యం రూ.8600 కోట్లు**
- **ఈ ఏడాది మరో 5 కొత్త బ్రాంచ్‌లు**
- **వీసీబీ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు**

**విశాఖపట్నం,జూన్ 07(ప్రజాక్షేత్రం):** ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ (వీసీబీ) ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.71.77 కోట్లు నికర లాభం కలిగి ఉందని వీసీబీ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు పేర్కొన్నారు.శనివారం ఉదయం ద్వారకానగర్‌లో గల బ్యాంకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.55 బ్రాంచిలు గల తమ బ్యాంకు పరిధిలో 1,11,593 మంది సభ్యులున్నట్లు రాఘవేంద్రరావు వివరించారు. వీసీబీలో షేరు ధనం రూ.389.55 కోట్లు కాగా, డిపాజిట్లుగా రూ.4354.73 కోట్లు ఉన్నాయన్నారు.కాగా రూ.3436.47 కోట్లు రుణాలు అందించినట్టు తెలిపారు. ఇందులో 95 శాతం కోటి రూపాయల కంటే తక్కువ మొత్తం అందజేశామని పేర్కొన్నారు.సామాన్యులకు ప్రాధాన్యమిస్తూ లక్షా 30 వేల మంది రుణగ్రహీతలకు వారి అవసరాలకు తగినట్లుగా సేవలందిస్తూ వివిధ వర్గాల మన్ననలు వీసీబీ పొందుతున్నట్టు తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సరానికి దాదాపు 7800 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేరుకున్నాయన్నారు.ఆరోగ్య బీమా పథకం ద్వారా వీసీబీ సభ్యులకు వైద్య బీమా అందిస్తున్నామని అన్నారు. మరణించిన సభ్యుల కుటుంబాలకు వారి షేరుధనానికి సమానంగా కనిష్టంగా రూ.5 వేలు, గరిష్టంగా రూ.లక్ష వరకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రమాదంలో మరణించిన సభ్యుల కుటుంబాలకు రూ.50 వేలు అదనంగా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. సభ్యుల పిల్లలకు విద్యా పురస్కారాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. రూ.8,600 కోట్ల ఆర్థిక లావాదేవీలు లక్ష్యం 202526 ఆర్థిక సంవత్సరాంతానికి రూ.8600 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేర్చడం లక్ష్యం కాగా ఈ ఏడాది మరో 5 బ్రాంచిలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది చివరకు నూజివీడు, తెనాలి,అమలాపురం, హైదరాబాద్, విశాఖపట్నంలలో కొత్తగా ఐదు బ్రాంచిలను ప్రారంభించుకుని బ్రాంచిల సంఖ్య 60కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రాఘవేంద్రరావు వివరించారు. భవిష్యత్‌లో నంద్యాల,అన్నమయ్య, సత్యసాయి ,ఖమ్మం,నల్గొండ, వరంగల్ ప్రాంతాల్లో తమ బ్యాంకు సేవలను విస్తరించాలని భావిస్తున్నామని అన్నారు. నాన్ షెడ్యూల్డ్ హోదాలో ఉన్న తమ బ్యాంకుకు షెడ్యూల్డ్ హోదా కల్పించేందుకు వీలుగా ఆర్‌బీఐకి ప్రతిపాదనలు పంపనున్నట్టు చెప్పారు. షెడ్యూల్డ్ హోదా ఉన్న బ్యాంకులతో పోల్చుకున్నా తమ బ్యాంకు అత్యధిక బ్యాంకుల కంటే అనేక అంశాల్లో మెరుగైన పనితీరును కనబరుస్తుందని రాఘవేంద్రరావు వివరించారు. తమ బ్యాంకు చోడవరంలో స్థలాన్ని కొనుగోలు చేసి కొత్తగా బ్రాంచిని ప్రారంభించిందన్నారు. గాజువాకలో బ్రాంచికు సొంత భవనాన్ని నిర్మించేందుకు వీలుగా కొనుగోలు చేసిన స్థలంలో నిర్మాణం ప్రారంభమైందన్నారు. గోపాలపట్నంలో కూడా 900 గజాల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. అమరావతి రాజధాని దృష్ట్యా విజయవాడ కేంద్రంగా కూడా బ్రాంచిలను ఏర్పాటు చేసేందుకు భవనాలను నిర్మించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. ఆదివారం మద్దిలపాలెం కాకతీయ కన్వెన్షన్ హాలులో జరగనున్న 110వ మహాజన సభలో డివిడెండ్‌ను ప్రకటించనున్నట్టు రాఘవేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సూర్పనేని నాగభూషణ చౌదరి, ఏజే స్టాలిన్, నామాన కామరాజు, వి. చంద్రశేఖర్, జేవీ సత్యనారాయణమూర్తి, గుళ్లపల్లి జనార్ధనరావు, సిహెచ్. ఆదినారాయణ శాస్త్రి, పి. వెంకట రమణారావు, కే. ప్రసాదరావు, ఉప్పలపాటి పార్వతిదేవి, సి. కోటేశ్వరరావు, సి. కృష్ణమోహనరావు, ఎ.రామకృష్ణారావు, ఈమని అవని, పివి నరసింహమూర్తి, సిహెచ్. రామారావు,ఎన్. అంజయ్య, డైరెక్టర్ (కో ఆప్టెడ్) డా. రామమూర్తి వైద్యనాధన్, సీఈఓ వివిబి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి అనురాధ

**విశాఖపట్నం,జూన్ 07(ప్రజాక్షేత్రం):** మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ ని మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రీసు అనురాధ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించగా,తిరిగి వాసుపల్లి గణేష్ కుమార్ నే ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలియజేస్తూ,వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి వాసుపల్లి గణేష్ కుమార్ రుణపడి ఉంటానని తెలిపారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి వైఎస్ఆర్సిపీ లో గుర్తింపు ఉంటుందన్నారు. మన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో మంచి గుర్తింపు తో పాటు సముచిత స్థానం లభిస్తుందని వాసుపల్లి తెలిపారు.



# మాజీ శాసన సభ్యులు పల్లా సింహాచలం మృతి

**సంతాపం తెలిపిన జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు**

**గాజువాక,జూన్ 07(ప్రజాక్షేత్రం):**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తండ్రి అప్పటి రెండో నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మరియు మాజీ VUDA బోర్డు సభ్యులు పల్లా సింహాచలం అకాల మృతి టీడీపీ పార్టీ కి తీరని లోటు.

* శాసన సభ్యునిగా పల్లా సింహాచలం విశాఖ అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిది

* టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

**గంట్ల శ్రీను బాబు**
**జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి**
**నేవల్ డాక్ యార్డ్ కేటీబీ**
**అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు.**

# సామాజిక , ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం

- **సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.**
- **సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడదాం.**
- **అంబేద్కర్ గారు ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.**
- **ఎమ్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి.**
- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.**




**మొయినాబాద్ జూన్a 06(ప్రజాక్షేత్రం):** సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని, దేశవ్యాప్తంగా పాలకులు పట్టించుకొని సమస్యలను గుర్తించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం ఎంఎస్ఎస్ గార్డెన్స్ లో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జీలు ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి రఘువరన్ మాదిగలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ " మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని, అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.. ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడతామని, స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా, ప్రజల సమస్యలు పేదల బాధలు ఎక్కడ అక్కడనే మిగిలిపోయి ఉన్నాయని, అందుకే అంబేద్కర్ గారు ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం, ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు. కనుక వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగుతామని, మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, క్యాశరం శంకర్ రావు మాదిగ, శ్యామలేటి గణేష్ మాదిగ, కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, బ్యాతల శివ శంకర్ మాదిగ, నాని భానుప్రసాద్ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, సింగదాసరి నరేష్ మాదిగ, రాజశేఖర్ మాదిగ, ఆనంద్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, కొండిగారి మహేందర్ మాదిగ, రమేష్ మాదిగ, నరసింహ మాదిగ, సుధాకర్ మాదిగ, నర్సింగ్ రావు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# పాల్వాయి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

- **ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల అస్తిత్వం**
- **ఎమ్మార్పీఎస్ ద్వారానే మాదిగ ఉప కులాల ప్రజలకు అన్ని రంగాల్లో సమన్యాయం**
- **బుర్రి సతీష్ మాదిగ**
- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి**

**జోగులాంబ గద్వాల జిల్లా,జూన్ 07(ప్రజాక్షేత్రం):** శనివారం మల్దకల్ మండలం పాల్వాయి గ్రామంలో మల్దకల్ మండల ఇన్చార్జి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల మోసన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే.సుందరాజు మాదిగ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి,జిల్లా ఇన్చార్జి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ హాజరయ్యారు.ఈ సమావేశంలో పాల్వాయి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా రాంపోగు ప్రవీణ్,అధికార ప్రతినిధి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి పేరపోగు ప్రసాద్,ఉపాధ్యక్షులు ఎస్.మహేష్,పి.లక్ష్మణ్,ప్రచార కార్యదర్శి,అశోక్, మునిస్వామి,కార్యదర్శులుగా హనుమంతు,రాజు,నల్లారెడ్డి, రాజు,గౌరవ అధ్యక్షులుగా రాంపోగు ఎల్లప్ప,రంజిత్ కుమార్,యాకోబు,ఆనందం, ఆర్. అంజనేయులు,శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ఏబీసీ వర్గీకరణ సాధించి ఎస్సీ వర్గీకరణ మాదిగ ఉపకులాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరగబోయే ఏ కార్యక్రమాన్ని అయినా కానీ నూతన పాల్వాయి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా జులై ఏడవ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మల్దకల్ మండల మాజీ అధ్యక్షుడు అమరవాయి తిమ్మన్న మాదిగ,నీలిపల్లి శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవినీతి, అవకతవకల పై బీజేపీ ఫిర్యాదు

**నాంపల్లి జూన్ 07(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో జరిగిన అవినీతి, అక్రమాలపై బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి శనివారం రాష్ట్ర కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ఆయన పేర్కొన్న ముఖ్య అంశాలు ఇవే ఆర్థికంగా స్థిరంగా ఉన్న వారికి ఇండ్లు మంజూరు కావడం ఇప్పటికే ఇండ్లు కలిగిన వారికి మళ్లీ ఇండ్లు కేటాయించడం కొంతమంది స్థానిక నాయకులు భారీ లంచాలు తీసుకుని తమ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు కేటాయించడం వాస్తవికంగా అర్హులైన గిరిజనులు, బీద ప్రజలు, మహిళలు, నిరుపేదలు విస్మరించబడటం కిషన్ రెడ్డి ఈ అంశాన్ని దృష్టిలోకి తీసుకుని తక్షణమే విచారణ జరిపిస్తామని, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం బీజేపీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు ఇంకా, ఇలాంటి పథకాల్లో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలన్నది బీజేపీ నిబద్ధత అని ఆయన పేర్కొన్నారు. "ప్రధాన మంత్రి ఆవాస్ యోజన" పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా ఇండ్లు మంజూరు అయ్యేలా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన హామీ ఇచ్చారు ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు వినిపించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా నాయకులు నకిరేకంటి రఘు గౌడ్, సాయి, కర్నాటి శివ తదితరులు పాల్గొన్నారు



# బక్రీద్ పర్వదినాన విశాఖలో ఘనంగా ఈదుల్ జుహా నమాజు

**విశాఖపట్నం,జూన్ 07(ప్రజాక్షేత్రం):** ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖ మహిళా కళాశాల ఎదురుగా ఉన్న సెంట్రల్ పార్క్ వద్ద ఈదుల్ జుహా (బక్రీద్) నమాజు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.మౌలానా హాజీ ఖాసింరజా ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి.ఈ సందర్భంగా సర్వమాన సమానత్వం,ప్రపంచ శాంతి మరియు సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేశారు. ఈదుల్ జుహా,బక్రీద్ పండుగగా కూడా పిలవబడుతుంది.ఇది త్యాగానికి ప్రతీకగా పరిగణించబడుతుంది.ప్రవక్త ఇబ్రహిం సల్లెల్లాహు అలైహివసల్లం తన ప్రియ కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లా ఆజ్ఞ మేరకు బలిగా ఇవ్వడానికి సిద్ధపడిన సంఘటనకు స్మారకంగా ఈ పండుగ జరుపుకుంటారు.ఈ నేపథ్యంలో మౌలానా హాజీ ఖాసింరజా తన ప్రవచనంలో త్యాగ భావన,భక్తి,సమర్పణ గురించి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు హైదర్ ఆలీ సింకా వివరించారు.



ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనాబ్ హైదర్ అలీ సింకా, ఆర్గనైజింగ్ సెక్రటరీ హాజీ ఎం.డి.రహమతుల్లా,ట్రెజరర్ హాజీ ఎస్.కె.అహ్మద్ వలీ, మహ్మద్ అస్లం తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది ముస్లిం సోదరులుతో పాటు ఇతర మతస్తులు ఈ ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని బక్రీద్ శుభాకాంక్షలు వినిమయించుకున్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు

**సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ,జూన్ 07(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో,ఘోర పరాజయం తప్పదని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇలాగే ఉద్యమకారులను.మోసం చేస్తే ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆశతో అధికారంలోకి తీసుకువస్తే ఈ ప్రభుత్వం కూడా వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ,నేటి వరకు ఉద్యమకారుల పూసే. ఎత్తడం లేదని త్యాగాలకు పోరాటాలకు ఉద్యమకారులే పునాదురాలని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి



మాట నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.లేకుంటే ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మృతదేహానికి నివాళులర్పించిన చెరుపల్లి సీతారాములు

**వలిగొండ,జూన్ 07(ప్రజాక్షేత్రం):**

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు పైళ్ళ గణపతి రెడ్డి తండ్రి సత్తిరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని వారి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు.ఈ అంతిమయాత్రలో పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు,వాకిటి వెంకటరెడ్డి, తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి,కల్కూరి రామచందర్, కర్ణకంటి యాదయ్య,శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి,రేకల లక్ష్మీనారాయణ, దొడ్డి బిక్షపతి,శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, పార్టీ గ్రామ శాఖ నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం

- అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారు..
- మోరంచపల్లి, నాగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాల ధ్వంసంపై ఎమ్మెల్యే సీరియస్..
- అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదన్న ఎమ్మెల్యే..
- మొదటి విడతలో ఇళ్లు రానివారు ఆందోళన చెందకండి..
- వివిధ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల మంజూరీ పత్రాల అందజేత సభలల్లో ఎమ్మెల్యే..



**రేగొండ జూన్ 07(ప్రజాక్షేత్రం):** అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని, ప్రజా ప్రభుత్వం హయాంలో ఏడాదిన్నరగా భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ఇందిరమ్మ ఇళ్ల కొరకు గ్రామాల్లో వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ , కొత్తపల్లిగోరి మండలాల్లోని జూబ్లీనగర్, రామన్న గూడెంతండా, భాగిర్తిపేట, దుంపిళ్లపల్లి, గూడెపల్లి, కొడవటంచ, మడతపల్లి, పొనగండ్ల, పోచంపల్లి, రంగయ్యపల్లి, రేపాకపల్లి, రేపాక, కనిపర్తి, రాయపల్లి, రూపిరెడ్డిపల్లి, చెన్నాపూర్, రేగొండ, పెద్దంపల్లి, జగ్గయ్యపేట, తిరుమలగిరి, నారాయణపూర్, కొత్తపల్లి(బీ) గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని.., మోరంచపల్లి, నాగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాల ధ్వంసంపై సరైన పద్ధతి కాదన్నారు. అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

**శిలాఫలకాల ధ్వంసంపై ఎమ్మెల్యే ఆగ్రహం...**

భూపాలపల్లి మండలం మోరంచపల్లి, నాగారం గ్రామాలల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్దిగంటల్లోనే శిలాఫలకాలను ప్రతిపక్ష నేతల ప్రోద్భలంతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా, వారిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీరియస్ అయ్యారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏదైనా ఉంటే వ్యక్తిగత విషయాలు ఉంటే ఉండనివ్వండి. కానీ, అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి కూడా పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని బీఆర్ఎస్ గుండాయిజం మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శిలాఫలక ధ్వంసానికి పాల్పడిన దుండగులను అదుపులోకి తీసుకొని, దానివెనక ఎంతటివారున్నా చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో గల్లంతైన యువకులు

- ఆరుగురు యువకుల గల్లంతు
- ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై పవన్ కుమార్
- యువకుల కోసం గాలింపు చర్యలు

**భూపాలపల్లి జూన్ 07(ప్రజాక్షేత్రం):** జయశంకర్ జిల్లా మహాదేవ్ పూర్ మండలం లోని అంబట్ పల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.. అంబట్ పల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గ్రామంలో జరిగిన శుభకార్యానికి హాజరై కార్యక్రమం అనంతరం (శనివారం సాయంత్రం..) గోదావరిలో స్నానానికి వెళ్లగా గల్లంతయ్యారు. గల్లంతయిన వారు వివరాలు... మధుసూదన్ (18) శివ మనోజ్ (15), తోకరి రాజకుమారుడు తోకరి రక్షిత (13), కర్నాల సమ్మయ్య కుమారుడు కర్ణాల సాగర్ (16) కొర్లకుంట గ్రామానికి చెందిన పండు(18), రాహుల్ (19) కార్యక్రమం అనంతరం స్నానానికి వెళ్లి గల్లంతయినట్టు స్థానికుల సమాచారం. ఘటన స్థలాన్ని చేరుకున్న మహాదేవుడు ఎస్సై పవన్ కుమార్ సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుంటున్నారు. మరియూ గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.



## భక్తి శ్రద్ధల మధ్య బక్రీద్ పండగ

**ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

**ఆత్మకూరు జూన్ 07(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం రోజు బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్, మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ పి.ఏ సి.యెస్ చైర్మన్ లక్ష్మికాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ మాజీ కో అప్షన్ సభ్యులు రియాజ్ అలీ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధపు ఆరోపణలు మానుకోవాలి

**రాజేంద్రనగర్, జూన్ 07(ప్రజాక్షేత్రం):** మణికొండ మున్సిపల్ పరిధిలోని ద సిటిజన్ కౌన్సిల్ వాళ్ళు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు అపద్ధపు ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణలు అవాస్తవమని ద సిటిజన్ కౌన్సిల్ కార్యదర్శి ఉప్పెంద్రనాథ్ రెడ్డి, కోశాధికారి లక్ష్మణరావు అన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని డాలర్ హిల్స్ కాలనీ యందు ఉపేంద్ర నాథ్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు వివరాలు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశం యందు సిటిజన్ కౌన్సిల్ కార్యదర్శి ఉప్పెంద్రనాథ్ రెడ్డి, కోశాధికారి లక్ష్మణరావులు మాట్లాడుతూ.... సిటిజన్ కౌన్సిల్ చేస్తున్న పనుల గురించి వివరిస్తూ సిటిజన్ కౌన్సిల్ నుంచి సొంత డబ్బులు కేటాయించి సోషల్ ఆక్టివిటీస్ చేస్తున్నామని ఎలాంటి దౌర్జన్యాలకు అక్రమాలకు పాల్పడడం లేదని వారు తెలియజేశారు. సిటిజన్ కౌన్సిల్ బద్నానం చేస్తే ఊరుకునేది లేదని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## నాగిరెడ్డి గూడెంలో వినూత్న రీతిలో సాగిన శాసనసభ్యులు రోషన్ కుమార్ వారి పల్లెనిద్ర

**ఏలూరు జిల్లా జూన్ 07 (ప్రజాక్షేత్రం):** చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన పల్లెనిద్ర కార్యక్రమం ఈసారి వినూత్న రీతిలో జరిగింది,గంటల తరబడి స్పీచ్లు ఇచ్చే కార్యక్రమం కాకుండా ప్రజలకు అర్థమయ్యే రీతిలో నాటు సారా కాయకుండా, అలాగే మద్యానికి బానిస అయ్యి, ఆ కుటుంబం పెద్దను కోల్పోతే ఆ కుటుంబం ఏ విధంగా రోడ్డున పడుతుందో ఆ కుటుంబం వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందనేది ఎమ్మెల్యే ఆలోచన మేరకు శ్రీ మహాలక్ష్మి కళాబృందం వారిచే మార్పు అనే లఘు నాటిక ద్వారా వినూత్న రీతిలో సంస్కృతిక నాటికల ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ మార్పు అనే డ్రామాలో ఎక్సైజ్ సీఐ అశోక్ కూడా ఆయన వంతుగా చిన్న రోల్లో నటించి మంచి సందేశం ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడం జరిగింది. శాసనసభ్యులు వారు, చదువుకుంటున్న పిల్లలందరిని వేదికపై రప్పించి వారితో ముచ్చటించడం ద్వారా చిన్నారులు ఎంతగానో సంబరపడ్డారు. చివరగా శాసనసభ్యులు వారు అదే గ్రామంలో ఒక నిరుపేద ఇంట్లో పని నిద్ర చేయడం ద్వారా ఈ కార్యక్రమం ముగిసింది,ఈ కార్యక్రమంలో చింతల పూడి పట్టణ మండల కోట మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత ముఖ్యంగా మహిళలు పాల్గొన్నారు.






## నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి

**పెద్దమందడి జూన్ 07(ప్రజాక్షేత్రం):**

పెద్దమందడి మండలం, మోజార్ల గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ కార్యకర్త వెంకటేష్ నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట సునీత తిరుపతయ్య, జగదీశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, నాగేంద్ర యాదవ్, శ్రీనివాసులు, జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## చింతలపూడి లింగాపాలెం గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలు

**ఏలూరు జూన్ 07(ప్రజాక్షేత్రం):** చింతలపూడి లింగపాలెం గ్రామాలలో బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నాను ఎవరికి వారు ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ముతవల్లి ఎస్పీ రహీం ధర్మాజీగూడెం పేషుమామ్, గౌరవ అధ్యక్షులు ఎండి అక్బర్ అలీ, ముతవల్లి గౌస్, సెక్రటరీ సయ్యద్ బాజీ, సుభాని జంగారెడ్డిగూడెం మస్తాన్, సాదిక్, షరీఫ్, బాషివలి, కోట నాగులు గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

## హజరత్ ఇబ్రహీం, ఇస్మాయిల్ అలైహివ సలాంల త్యాగానికి ప్రతీక బక్రీద్

**మండలంలో ఘనంగా ఈదుల్ అజ్హ వేడుకలు**



**చిగురుమామిడి, జూన్ 07(ప్రజాక్షేత్రం):** మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఈద్ఉల్ అజ్హ బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఇందుర్తి, ఉల్లంపల్లి, కొండాపూర్, చిగురుమామిడి, ముది మాణిక్యం, ముల్కనూర్, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో ఈద్ఉల్అజ్హ వేడుకలను ఘనంగా జరిగాయ. మండలంలోని మేజర్ గ్రామమైన ఇందుర్తిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్ వాజీబ్ నమాజును ఆరు ఎక్కువ తక్బీర్లతో వాజీబ్ నమాజును ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు దుఆ చేశారు. హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహి సలాం ల త్యాగాల ఫలితమే బక్రీద్ పండుగని, వారు నడిచిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అల్లాహ్ మెప్పు పొందాలని మతగురువులు సందేశం ఇచ్చారు. బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నటువంటి ముస్లిం సోదరులందరికి పలువురు రాజకీయ నేతలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందుర్తి మస్జిద్ కు ముస్లిం సోదరుల రాకతో కళకళ్లాడింది. నమాజు అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు పరస్పరం ఒకరినొకరు తెలియజేసుకున్న సంతోషంతో జరుపుకున్నారు. కొంతమంది ముస్లిం సోదరులు హిందూ సోదరులను ఇంటికి పిలిపించుకొని వారికి పండుగ విందును ఇచ్చారు . స్వార్థం వీడి ప్రేమను పంచాలని భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజంలో ఎదుటి వారి బాధలను ఆకలిని ఇబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చే క్రమంలో సహాయం చేయడానికి ముందుకు ముందుండాలని మనుషులంతా ఒక్కటేనని మానవత్వం మన అభిమతమని జీవన ప్రమాణాలు కొనసాగించాలని సందేశమిస్తూ మౌలానా షాదుల్లా పండుగ నమాజును చదివించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి నన్నే మియా, షేక్ సిరాజ్ పాషా, ఎండి అబ్రార్, అశ్వక్, ఎండి జావిద్, నవాబ్, ఇక్బాల్,అప్సర్, అమిన్ పాషా, షంషీర్ షేక్ చాంద్, ఉమర్, అబ్బాస్, ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించేందుకు కాలేజీల నిర్వహణ

**శ్రీ ప్రతిభ, శ్రీసాయి కళాశాల డైరెక్టర్ వెల్లడి.**



**ఏలూరు జిల్లా జూన్ 07(ప్రజాక్షేత్రం):** నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ధర్మాజీగూడెంలోని శ్రీ ప్రతిభ, శ్రీ సాయి జూనియర్ కళాశాలలను నిర్వహిస్తున్నా మని పాఠశాలల డైరెక్టర్ సుజాత కుమారి పేర్కొన్నారు. కాలేజీల నిర్వ హణపై నిర్వహించిన సమీక్షలో ఆమె తమ అభిప్రా యాలు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలోని ఇంటర్ చదివే విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ కళాశాలలో అన్ని సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్టు లను బోధించేందుకు నిష్ణాతులైన అధ్యాపకులను నియమించామని తెలిపారు. బాలికల కోసం ప్రత్యేకంగా శ్రీ ప్రతిభ కాలేజీని ఏర్పాటు చేశామని అన్నారు. కాలేజీల నిర్వ హణకు గ్రామ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ధర్మాజీగూడెం గ్రామ పెద్దలు సహకారం తీసుకుంటున్నా మని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థులు క్రమశిక్షణగా ఉండేందుకు ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలోనూ, క్రమశిక్షణలోనూ జిల్లాలోనే తమ కాలేజీలు ముందుండాలనేది తమ లక్ష్యమని తెలిపారు. దూర ప్రాంతాలకు వ్యయ ప్రయాసలతో వెళ్లకుండా తమ కళాశాలలోనే ఎంసెట్, నీట్, ఐఐటి, శిక్షణ ఇస్తున్నామని డైరెక్టర్ తెలిపారు.

## ధర్మాజీ గూడెం శ్రీవిద్య హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ పురస్కారాలు లో ఎంపిక

**ఏలూరు జిల్లా జూన్ 07(ప్రజాక్షేత్రం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రతిభ పురస్కారాలలో శ్రీవిద్య హై స్కూల్ విద్యార్థులు ఎన్.హనిఫ్. పి శశి వరుణ్ వరుణ్ పురస్కారాలు సాధించారు మీరు ఇద్దరికీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.



## మద్యం మత్తుతో ఇద్దరు వ్యక్తులపై దాడి




**చేవెళ్ల, జూన్ 07(ప్రజాక్షేత్రం):** మద్యం మత్తులో తండ్రీకొడుకులతో పాటు కారుపై దాడి చేశారు. బాధితులు, పోలీసుల వివరాల ప్రకారం.. చేవెళ్ల మున్సిపల్ కేంద్రానికి చెందిన మహమ్మద్ షఫీయుద్దీన్ బక్రీద్ కోసమని శుక్రవారం రాత్రి తన పెద్ద కొడుకు తాఖీయుద్దీన్, మిత్రుడు మహమ్మద్ హుస్సేన్, మనవడితో కలిసి గొర్రెలు తెద్దామని కారులో ఎన్కెపల్లి గ్రామానికి వెళ్తున్నారు. ఊరెళ్ల గ్రామంలోని అంబేద్కర్ చౌరాస్తా వద్దకు చేరుకోగానే గ్రామానికి చెందిన గూడెపు శ్రీను, కిరణ్, మరో ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి రోడ్డుకు అడ్డంగా బైక్ పెట్టారు. షఫీయుద్దీన్, తాఖీయుద్దీన్ కిందకు దిగి రోడ్డు ఖాళీ చేయమని కోరారు. అయినప్పటికీ వినకుండా అసభ్యకరమైన భాషలో దూషిస్తూ వాగ్వాదానికి దిగారు. అంతేకాదు మరికొందరిని అక్కడికి పిలిపించి తండ్రీకొడుకులపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా మొబైల్ కూడా లాక్కొని రాళ్లు, మ్యాన్హోల్ సిమెంట్ మూతతో కారు అద్దాలు ధ్వంసం చేశారు. ఈ గొడవలో తాఖీయుద్దీన్ కు కుడి చేతికి తీవ్ర గాయమైంది. బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఘటనా స్థలానికి చేరుకునేలోపు నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. షఫీయుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై శిరీష తెలిపారు.



## మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 07(ప్రజాక్షేత్రం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకు ముందే వీరంతా ఢిల్లీలోని ఏఐసీసీ నేతలను కలిసి ఎస్సీ వర్గానికి చెందని ఎమ్మెల్యేలకు కేబినెట్ లో అవకాశం కల్పించాలని కోరారు. ఇవాళ సీఎం రేవంత్ ను కూడా హైదరాబాద్ లో ఇదే అంశంపై మళ్లీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## రైతు సంక్షేమ కమిషన్ దృష్టికి రైతుల సమస్యలు.. త్వరలో రైతు భరోసా

**హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ దృష్టికి చాలా రైతు సమస్యలు వస్తున్నాయని.. కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, సమస్యలపై అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను సీఎం రేవంత్‌రెడ్డి సహా కేబినెట్ ముందు పెడుతున్నామని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతు మహోత్సవం రెండో రోజు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.

త్వరలోనే 4 ఎకరాలపై ఉన్న రైతులందరికి రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమవుతాయన్నారు. కమిషన్ ఆదర్శ రైతు వ్యవస్థ, చెరువులు, కుంటల పునరుద్ధరణ, రైతులకు మట్టి నమూనా పరీక్ష పరికరాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల పంపిణీ, పండే పంటలకు అనుగుణంగా కొత్త మార్కెట్లు ఏర్పాటు, ఆధునీకరణ మార్కెట్ల వ్యవస్థ, కౌలు రైతుల విషయంలో నిర్దిష్టమైన ప్రణాళికలు, విత్తన చట్టం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేలా సిఫారసులు చేసి ప్రభుత్వం ముందు పెట్టామని.. కేబినెట్ ఆమోదం తరువాత అవి అమలు కానున్నాయన్నారు.

**రైతే పెద్ద శాస్త్రవేత్త..**

ములుగు జిల్లాలో మల్టీనేషనల్ కంపెనీలు రైతులను మోసం చేశాయనీ, ఈ విషయంలో కమిషన్ విచారణ చేపట్టి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని 2004 నుంచి కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతే పెద్ద శాస్త్రవేత్త, దశాబ్ధాల కాలంగా ఎవుసం చేస్తూ, ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగం, వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా అభివృద్ధి అవుతున్నాడని కోదండరెడ్డి వివరించారు.

సంప్రదాయ పంటల్లో పసుపు ఒక పంటననీ, ఈ పసుపు ద్వారా కరోనా సమయంలో ఎందరో బతికి బయటపడ్డారన్నారు. ఈ విషయాన్ని స్వయంగా దేశ ప్రధాని మోడీ వెల్లడించారని గుర్తు చేశారు. ఎవుసంలో పెట్టుబడి తగ్గి ఆదాయం పెరిగే పంటలవైపు మళ్లాలని రైతులకు సూచించారు. పంట చేన్ల వద్ద కోతుల బెడద నివారించేందుకు నాబార్డు సహకరంతో సోలార్ ఫెన్సింగ్ వేసుకునేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు.

అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్‌స్‌ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, కమిషన్ సభ్యులు కేవీన్ రెడ్డి, భవానిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులుపాల్గొన్నారు.



# మా భూములు మాకు ఇవ్వండయ్యా





- ప్రజా పాలనలో పేద ప్రజల భూములు గుంజుకుంటున్నారు
- ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి
- యెన్కెపల్లి ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ద రెడ్డీ వెంకట్ రెడ్డి

**మొయినాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో 180 సర్వే నంబర్ లో 99.14 తొంబై తొమ్మిది ఎకరాల పద్నాలుగు గుంటల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది. పేద ప్రజలకు అండగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మద్దతు తెలిపారు. అంతరం మీడియతో మాట్లాడుతూ ఈయొక్క భూమిని గోశాలకు ఇస్తున్నామని చెప్పి నీరు పేద రైతులకు అన్యాయం చేస్తున్నారు. రైతులు ప్రభుత్వనికి పన్నులు కట్టరు. 60 ఏళ్ల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుల భూమిని ఎలా తీసుకుంటారు అని ఆమె మండిపడ్డారు. ఇలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే ప్రభుత్వం మరిఇంకోసారి ఆలోచన చేయాలని ఆమె అన్నారు. 50 మంది కుటుంబాలు దళిత బహుజనుల భూములే వాళ్లకు దొరికాయ ఒక్క ఎకరం రెండు ఎకరాలు ఉన్న చిన్నకారు రైతుల జీవనోపాధ్యం కోల్పోతున్నారు. పంటపొలాలను పరిశీలించి వారి నుంచి పూర్తి వివరాలు తెలుసుకొని భూమి కోల్పోతున్న రైతులకు భరోసగా ప్రభుత్వంపై భూ పోరాటం చేద్దామని హామీ ఇవ్వడం జరిగినది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 17 నెలలుగా రాష్ట్రంలోనే వివిధ నియోజకవర్గంలో ముఖ్యముగా మహేశ్వరం లోని కందుకూరు ఘటన, కొడంగల్ లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు యెన్కెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. భూమిని కోల్పోతున్న రైతులుకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని చెప్పడం జరిగినది.1998 వరకు ఆ భూమి వాళ్ల పేరు మీద ఉన్నది, వాళ్ళు సిస్తులు కట్టి అట్టి భూమిని వ్యవసాయంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు, ఆ భూమి వాళ్ళ అధీనంలో ఉన్నది వాళ్ళకి హక్కులు ఉన్నాయి కదా 70 ఏళ్ల నుంచి వాళ్ళు సాగు చేసుకున్నారు కాబట్టి వాళ్ళకి ఆ భూమి హక్కు ఉన్నది అని తెలిపారు.. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ ఫోలింగ్ విషయంలో గవర్నమెంట్ అని కాలంలో వచ్చిందని తెలిపారు. రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవటం అన్యాయమని అధికారులకు నిలదీశారు. ఈ ప్రభుత్వం నిజంగా భూమిని పులింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్టప్రకారం చేయాలని కోరుతూ, మొయినాబాద్ లో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి. అని తెలిపారు. మరియు ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్జి మంత్రి గారితో మాట్లాడుతాను. అని తెలియజేస్తూ, మనకు చివరిగా న్యాయపోరాటం ఉంది కాబట్టి న్యాయపోరాటం చేద్దామని అన్నారు. మీకు అండగా మేమున్నాము మా బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని వాళ్ళకి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వందలాదిగా భూమి కోల్పోయిన రైతులు వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి, నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి,నరోత్తం రెడ్డి, మొర శ్రీనివాస్, శ్రీహరి యాదవ్, బసవపురం అంజయ్య గౌడ్, సత్తిరెడ్డి, సిహెచ్ సత్తయ్య, మాణిక్ రెడ్డి, చిటిగిద్ద కృష్ణారెడ్డి, దేశముల ఆంజనేయులు, సునీల్, రాఘవ రెడ్డి, అరవింద్, మదికొండ రవి యాదవ్, రామ్ రెడ్డి, దర్గా రాజు, సంఘం రాజు, సోషల్ మీడియా అధ్యక్షులు సుభాష్ వాంకడ, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్, సుధాకర్, సుధాకర్ యాదవ్, పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్ కుమార్, భాస్కర్, శ్రీనివాస్, మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము, పెండ్యాల శ్రీనివాస్ బిఆర్ఎస్ యెన్కెపల్లి గ్రామ అధ్యక్షులు, గడ్డం వెంకట్ రెడ్డి, ప్రమీల, మంజుల, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిందలు.. దందాలు.. చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన



**హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):**

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు.

గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్ప కూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునే వారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు.

కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.

# రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం.. సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించాం

**హైదరాబాద్ జూన్ 07(ప్రజాక్షేత్రం):**

కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (Harish Rao) అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలో మీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరి పై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే.


తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహితచేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు.

అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం.' అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.



# ‘కల్కి 2’ నుంచి కూడా దీపిక ఓట్..?

‘కల్కి’ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ భామ దీపిక పదుకొణె. ‘కల్కి’ తర్వాత దీపిక మార్కెట్ చాలా పెరిగింది. తాజాగా ‘స్పిరిట్’ సినిమా నుంచి బయటకు వచ్చేసిన వివాదంతో అమ్మడు వార్తల్లో నిలిచింది. అయితే ఇప్పుడు ‘కల్కి2’ నుంచి దీపిక బయటకు వచ్చేయనుందన్న టాక్ గట్టిగానే వినిపిస్తోంది. ‘స్పిరిట్’ సినిమాకు పెట్టినట్లుగానే ‘కల్కి 2’ సినిమాకు కూడా ఈ ముద్దుగుమ్మ భారీ కండిషన్స్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా వచ్చిన కల్కి సినిమా భారీ హిట్ అయింది. దానికి సీక్వెల్ గా కల్కి2 రాబోతోంది. ఇందులో దీపికనే కనిపించాలి. అయితే ఇప్పుడు చాలా కండీషన్లు పెట్టేస్తుండటంతో నాగ్ అశ్విన్ కు ఇబ్బందులు తప్పట్లేదంట. ఈ ఏడాది చివర్లో మూవీ షూటింగ్ స్టార్ట్ చేయాలని అనుకున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఇలాంటి టైమ్ లో దీపిక కండీషన్లు పెట్టేయడం పెద్ద సమస్యగా మారింది. తాను రీసెంట్ గానే తల్లి అయ్యాను కాబట్టి రోజుకు ఎనిమిది గంటలే పనిచేస్తానని చెప్పిందంట. పైగా నైట్ టైమ్ లో షూటింగ్ ఉండొద్దని.. తనకు కావాల్సినప్పుడు బ్రేక్ ఇచ్చేయాలని.. అడిగినంత రెమ్యునరేషన్ ఇవ్వాలని అంటోందంట. మరి నాగ్ అశ్విన్ ఆమె అడిగిన వాటికి ఒప్పుకుంటాడా లేదంటే తీసేసి వేరే వాళ్లను తీసుకుంటాడా అన్నది చూడాలి.






# ‘హరిహర వీరమల్లు’ మళ్లీ వాయిదా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న ‘హరి హర వీరమల్లు’ సినిమా విడుదల మరోసారి వాయిదా పడింది. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. ‘హరిహర వీరమల్లు’ మరోసారి వాయిదా పడినట్లు టీమ్ తాజాగా అధికారికంగా ప్రకటించింది. ‘‘అచంచలమైన ఓపిక, నమ్మకంతో ‘హరిహర వీరమల్లు’ సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం’’ అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది.



# దుల్కర్ నిజంగానే చాలా లక్కీ..

దుల్కర్ సల్మాన్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. సీతారామమ్‌తో అందరి మనసులు దోచిన ఈ కన్నడ హీరో.. లక్కీ భాస్కర్‌తో మరోసారి ఔరా అనిపించాడు. తాజాగా లక్కీ భాస్కర్ కాదు.. లక్కీ దుల్కర్ అంటూ తెలుగు తమ్ముళ్లు ఈ యంగ్ హీరోను పిలుస్తున్నారు. అందుకు చాలా పెద్ద రీజనే ఉంది. పాన్ ఇండియా మార్కెట్ ఉన్న దుల్కర్‌ను ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. కేవలం మలయాళం భాష దర్శకులు మాత్రమే కాదు, తెలుగు, తమిళ, హిందీ, కన్నడ దర్శకులు సైతం ఆయనను దృష్టిలో పెట్టుకొని కథలు రాయడం మొదలు పెట్టారు. అందులో భాగంగా ముందుగా ఆయనకు కమలహాసన్ హీరోగా నటించిన ఇండియన్ 2 సినిమాలో సిద్ధార్థ్ పాత్ర దక్కింది. అయితే ఏమనుకున్నాడో ఏమో, ఆ పాత్ర చేయలేనని చెప్పడంతో సిద్ధార్థ్ ఆ పాత్ర చేశాడు. ఇప్పుడు థగ్ లైఫ్ సినిమాలో కూడా శింబు చేయాల్సిన అమర్ పాత్ర దుల్కర్ సల్మాన్ చేయాల్సింది. అయితే ఏమనుకున్నాడో ఏమో, ఈ సినిమా కూడా తాను చేయలేనని చెప్పాడు. అలా తెలివిగా రెండు సినిమాలను ఆయన వద్దనుకున్నాడు. అయితే ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మాత్రమే కాదు, ఆడియన్స్ కూడా ఏమాత్రం బాగులేదని పెదవి విరిచినవే రావడం గమనార్హం. ఒక పక్క ఆయన లక్కీ భాస్కర్ కాదు, లక్కీ దుల్కర్ అని కొంతమంది అంటుంటే, అందులో లక్కు ఏముంది, స్క్రిప్ట్ జడ్జ్‌మెంట్ కరెక్ట్‌గా ఉంది కాబట్టి ఆయన లక్కు బాగుందని మరికొందరు అంటున్నారు.



# బన్నీ, అట్లీ మూవీ.. నేడే బిగ్ అనౌన్స్‌మెంట్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ పాన్‌ఇండియా సినిమా ‘ఏఏ22’ నుండి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ఈరోజు ఉదయం 11 గంటలకు ఒక బిగ్ అనౌన్స్‌మెంట్ రానుందని సమాచారం. ఇందులో భాగంగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ఈ సినిమాలో ప్రధాన హీరోయిన్‌గా నటించనున్నట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని టాక్. బాలీవుడ్ క్వీన్ దీపికా పదుకొణె ఈ సినిమాలో ప్రధాన హీరోయిన్‌గా ఎంపికైంది. గతంలో అట్లీతో “జవాన్” సినిమాలో పనిచేసిన దీపికా, ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన నటించడం ద్వారా తెలుగు సినిమాలో మరోసారి తన సత్తా చాటనుంది. ఆమెతో పాటు, మృణాల్ ఠాకూర్ మరియు జాన్వీ కపూర్ కూడా ఈ సినిమాలో నటించనున్నారు. దీపికా ఈ సినిమా కోసం ప్రత్యేకమైన లుక్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది, మరియు ఆమె రోల్ హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లతో నిండి ఉండవచ్చని సమాచారం.



# అగ్రహీరోలపై బన్నీవాసు కీలక పోస్ట్

టాలీవుడ్ టాప్ హీరోలపై నిర్మాత బన్నీ వాసు కీలక పోస్ట్ ఒకటి పెట్టాడు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ప్రస్తుతం పర్సంటేజీ విధానంపై కాకుండా ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. ‘‘ఎగ్జిబిటర్లు, నిర్మాతలు గ్రహించాల్సింది, కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజీ విధానం కాదు. ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడం ఎలా అన్న విషయాన్ని వాళ్లు పరిగణలోకి తీసుకోవాలి. ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావలా, నాది పావలా అని కొట్టుకోవడం కాదు. మునపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలి. సినిమా విడుదలైన 28 రోజుల్లోపే ఓటీటీకి ఇవ్వాలనే ట్రెండ్ కొనసాగితే రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూతపడే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకు ఒక సినిమా, మూడు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తే థియేటర్లకు ప్రేక్షకులు దూరమైపోతారు. ఈ సమయంలో చాలామంది యజమానులు తమ థియేటర్లను నడపలేక మూసేస్తారు. సింగిల్ స్క్రీన్స్ మూతపడితే.. కేవలం మల్టీప్లెక్సుల వల్ల మీ సినిమాకు థియేటర్స్ నుంచి వచ్చే ఆదాయంలో కేవలం 43% మాత్రమే నిర్మాతలకు వెళ్తుంది. ఈ విషయాన్ని అగ్ర హీరోలు గ్రహించాలి’’ అని బన్నీ వాస్ పేర్కొన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330


WWW.PRAJAKSHETRAM.IN